క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలని అంబేడ్కర్ విగ్రహానికి వినతి


నిరసన తెలుపుతున్న ఆపరేటర్లు

జగిత్యాలటౌన్: సమస్యలు పరిష్కరించి పే స్కేలు అమలు చేయాలని ఈ పంచాయతీ ఆపరేటర్లు సమ్మె నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఈ పంచాయతీ టెక్నికల్ వింగ్ పిలుపు మేరకు శుక్రవారం జగిత్యాల తహసీల్ చౌరస్తాలో సమ్మెలో భాగంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సంయుక్త కార్యదర్శి సాంబశివ, జిల్లా అధ్యక్షుడు గొట్టె రమేష్, నాయకులు పల్లికొండ సంతోష్‌కుమార్, గంగమల్లు, వెంకటరమణ, నాగమణి, జిల్లాలోని ఆపరేటర్లు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పూర్తిచేసేందుకు చర్యలు


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ హన్మండ్లు

రాయికల్: పట్టణంలో టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపడుతున్న సీసీరోడ్లు, మురికికాలువల నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై పాలకమండలి సభ్యులు తీర్మానం చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని, దసరా, బతుకమ్మ పండగలను ఘనంగా నిర్వహించేందుకు అన్నిరకాల చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సమావేశంలో కమిషనర్ సంతోష్‌కుమార్, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, కౌన్సిలర్లు సాయికుమార్, కాంతారావు, తురగ శ్రీధర్‌రెడ్డి, అన్వరిబేగం, కల్లెడ సునీత, మ్యాకల అనురాధ పాల్గొన్నారు.

కబడ్డీలో విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో

జగిత్యాలరూరల్: జిల్లాస్థాయి అండర్ 14 బాలికల కబడ్డీ విభాగంలో జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎంఈవో గాయత్రి శుక్రవారం విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నాగసుధారాణి, పీడీ వినీత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం అందజేత


పోషకాహారం అందిస్తున్న ప్రతిభ

ఇబ్రహీంపట్నం: అంగన్‌వాడీ టీచర్లు సమ్మె చేస్తుండటంతో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు శుక్రవారం మండల కేంద్రంలోని 1, 2, 3 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రతిభ, అంగన్‌వాడీ కేంద్రాల ఇన్‌చార్జీలైన వీవోఏలు కళ, ప్రవళిక, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం


నగదు అందిస్తున్న గుగ్గిళ్ల రవి గౌడ్

కోరుట్లరూరల్: మండలంలోని సంగెం గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు బోయిపెల్లి భూమయ్య ఏడాది క్రితం ఖతార్‌లో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి గల్ఫ్ జేఏసీ చైర్మన్ గుగ్గిళ్ల రవిగౌడ్ శుక్రవారం రూ.25 వేల ఆర్థికసాయం అందించారు. భూమయ్య కుమారుడిపై చదువుల కోసం సాయం చేశామని పేర్కొన్నారు. గతంలో కుటుంబ ఆర్థిక అవసరాల కోసం తెలంగాణా గల్ఫ్ సమితి ఖతార్ కార్మిక సంఘం తరపున రూ.లక్షా పదివేలు అందించామని రవిగౌడ్ తెలిపారు. సమితి ప్రధాన కార్యదర్శి బొడ్డు ప్రేమ్ కుమార్ సౌజన్యంతో సాయం చేశామన్నారు.

కల.. నెరవేరనున్న వేళ

- కోరుట్లలో ప్రారంభానికి సిద్ధంగా మినీ ట్యాంక్ బండ్
- అధికార యంత్రాంగం కసరత్తులు
- రూ.6 కోట్ల నిధులతో అభివృద్ధి
- బోటింగ్‌తో కొత్త శోభ


చెరువు కట్టపై ఏర్పాటు చేసిన రెయిలింగ్

కోరుట్లటౌన్: కోరుట్ల పట్టణవాసుల కల నెరవేరనుంది. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న మినీ ట్యాంక్ బండ్ ప్రారంభానికి సిద్ధమైంది. ఈమేరకు అధికార యంత్రాంగం కసరత్తులు మొదలుపెట్టింది. ప్రభుత్వం రూ.6 కోట్లు విడుదల చేయగా మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులు పూర్తి చేశారు. మరోవైపు బోటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుండగా మద్దుల చెరువు కొత్త శోభను సంతరించుకోనుంది. చెరువుకు ఒకవైపు కట్ట నిర్మాణం పూర్తయింది. కట్టపై సిమెంట్‌రోడ్డు వేశారు. అక్కడక్కడ అందమైన ఆకృతులు నిర్మించారు. కట్టపై రెయిలింగ్ ఏర్పాటు చేశారు. చెరువులోకి దిగేందుకు ప్రత్యేకంగా మెట్లు నిర్మించారు. విద్యుత్ సౌకర్యం, కట్ట రెండు చివర్లో పెద్ద ఇనుపగేట్లు ఏర్పాటు చేశారు. మినీ ట్యాంక్‌బండ్ పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచనుంది.


కట్టపై అందమై ఆకృతులు


మద్దుల చెరువులో బోటింగ్

కోరుట్లకు కొత్త శోభ



మినీట్యాంక్ బండ్‌తో కోరుట్లకు కొత్త శోభ వస్తుంది. ఏళ్లుగా ప్రజలకు ఆహ్లాదం లేకుండా పోయింది. మినీ ట్యాంక్ బండ్ ప్రారంభంతో ప్రజలు సేద తీరేందుకు వీలవుతుంది.

– ప్రదీప్, వ్యాపారి, కోరుట్ల

పనులు పూర్తయ్యాయి



మినీ ట్యాంక్‌బండ్ పనులు పూర్తయ్యాయి. కొద్ది రోజుల్లో ప్రారంభించి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నాం. బోటింగ్ ఏర్పాటు చేయనున్నాం.

– రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్, కోరుట్ల

●నేడు మన వార్డు మన ఎమ్మెల్యే

రాయికల్: రాయికల్ మున్సిపాలిటీలోని 1, 8, 9 వార్డుల్లో శనివారం మనవార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు శుక్రవారం తెలిపారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆయా వార్డులలో పర్యటిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తారని, వార్డుల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కౌన్సిలర్లు సకాలంలో హాజరు కావాలన్నారు.

●అక్టోబర్ 1న వయోవృద్ధుల దినోత్సవం

జగిత్యాల: దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్, సాధికారతశాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 1న సమీకృత కార్యాలయంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించనున్నామని తెలిపారు. అధిక సంఖ్యలో వయోవృద్ధులు, ఎన్జీవోలు, అందరు హాజరు కావాలని కోరారు.

●స్వామినాథన్ మృతికి సంతాపం

మెట్‌పల్లి: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం హరిత విప్లవ పితామహుడు ఎం.ఎస్ స్వామినాథన్ మృతికి సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బూర్ల చంద్రశేఖర్, ఉపన్యాసకులు వెంకన్న, బిల్ల రాజేందర్, మనోజ్‌కుమార్, గట్టయ్య, అంజయ్య, గణేష్ తదితరులున్నారు.

●నేడు పింఛన్‌గుర్తింపు కార్డుల అందజేత

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్‌రెడ్డి గార్డెన్స్‌లో శనివారం పింఛన్ గుర్తింపు కార్డులను అందజేయనున్నామని మెట్‌పల్లి ఎంపీడీవో భీమేశ్ రెడ్డి తెలిపారు. మండలంలోని వేంపేట, చింతలపేట, చౌలమద్ది, పెద్దాపూర్, కొండ్రికర్ల, కోనరావుపేట, రామారావుపల్లె గ్రామాలకు చెందిన పెన్షన్ దారులకు కార్డులు పంపిణీ చేస్తామని, పింఛన్ దారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

భగత్‌సింగ్ అడుగుజాడల్లో నడవాలి


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

ఇబ్రహీంపట్నం: యువత భగత్‌సింగ్ అడుగుజాడల్లో నడవాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని వర్షకొండ గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన భగత్‌సింగ్ విగ్రహాన్ని ప్రారంభించారు. దేశం కోసం పోరాడిన మహనీయుడు భగత్‌సింగ్ విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని దాతలను అభినందించారు. అనంతరం రూ. 20 లక్షలతో నిర్మించనున్న హెల్త్ సబ్‌సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఇప్పటివరకు సుమారు రూ.4 కోట్ల అభివృద్ధి పనులు చేశామన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కు మద్దతు తెలుపుతూ బీసీకాలనీవాసులు ప్రతిజ్ఞ చేశారు. ఎంపీపీ భీమేశ్వరి, వైస్‌ఎంపీపీ లక్ష్మారెడ్డి, సర్పంచ్ శ్యామల, ఉపసర్పంచ్ లక్ష్మణ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు వెంకట్, నాయకులు తుక్కారం, రాజన్న, దశరథ్‌రెడ్డి, విగ్రహదాత సురేశ్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇళ్లులేని పేదలకోసం గృహలక్ష్మి

ఇళ్లులేని పేదలకోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకం ప్రవేశం పెట్టారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం శివారులోని వేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో మండలంలోని 17 గ్రామాలకు చెందిన 386 మంది లబ్ధిదారులకు మొదటి విడతగా గృహలక్ష్మి మంజూరు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. అర్హులైన పేదలకు పథకం కింద ఇండ్లు మంజూరు చేస్తామని, తొమ్మిదేళ్లలో అమలు చేసిన పథకాలను వివరించారు. కల్లబొల్లి మాటలు చెప్పే నాయకులను నమ్మొద్దని రాబోయే ఎన్నికల్లో పనిచేసే ప్రభుత్వం, నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, ఎంపీడీవో ప్రభు, ఎంపీవో కృపాకర్, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎలేటి చిన్నారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ్ రెడ్డి, మండల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తూకంలో కోతపెట్టి రైతులను నష్టపరిచారు


రేచపల్లిలో సారంగాపూర్ పీఏసీఎస్ సమావేశం

సారంగాపూర్: వరి ధాన్యం తూకంలో మిల్లర్లు ఇష్టారీతిగా కోత పెట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, నష్టాన్ని ఎవరూ పూడ్చలేకపోయారని సభ్యులు పాలకవర్గంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం సారంగాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం సంఘ అధ్యక్షుడు ఏలేటి నర్సింహారెడ్డి అధ్యక్షతన రేచపల్లి గ్రామంలోని సంఘం గోదాములో నిర్వహించారు. గత యాసంగి, వానాకాలం ధాన్యం తూకంలో క్వింటాళ్ 8 నుంచి 10 కిలోల వరకు వివిధ కారణాలు చూపుతు మిల్లర్లు కోత విధించారని, రైతులకు జరిగిన నష్టానికి ఎవరు బాధ్యతవహిస్తారని సభ్యులు మోత్కూరి ప్రసాద్, మేడిపల్లి ఆనందరెడ్డి, బేర మహేశ్ ప్రశ్నించారు. పలువురు రైతులు మద్దతు పలకడంతో చర్చ వాడివేడిగా సాగింది. వచ్చే పంట కోత లేకుండా తూకం జరిగేలా చూస్తామని సంఘం అధ్యక్షుడు నర్సింహారెడ్డి తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పల్లపు బాపిరాజు, సంఘ సీఈవో ఎండీ ఇస్మాయిల్, వైస్‌ఎంపీపీ సొల్లు సురేందర్, సర్పంచులు ఎడమల జయ, గుర్రాల రాజేందర్‌రెడ్డి, సభ్యులు ఎండీ ఇబ్రహీం, కోండ్ర రాంచంద్రారెడ్డి, కాయితి శేఖర్, ఆనెగాళ్ల గంగారాం పాల్గొన్నారు.

బీర్‌పూర్ పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం


మాట్లాడుతున్న డైరెక్టర్ రాంచందర్‌రావు

సారంగాపూర్: బీర్‌పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో 210 మందికి రుణమాఫీ అమలుకావల్సి ఉందని ఉమ్మడి జిల్లా కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం సంఘం సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఇప్పటి వరకు సంఘం పరిధిలో 230 మంది రైతులకు రూ.1.92 కోట్ల రుణమాఫీ జరిగిందని, వీరికి తిరిగి కొత్త రుణాలు ఇచ్చామన్నారు. సంఘంలోని రైతులు డిపాజిట్లు, లాకర్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ మసర్తి రమేష్, కేడీసీసీ బ్యాంక్ తుంగూర్ శాఖ మేనేజర్ హరిప్రసాద్, మాజీ అధ్యక్షుడు మెరుగు రాజేశం, సంఘం సీఈవో అయ్యోరి తిరుపతి, ఉపాధ్యక్షుడు ఉరడి కొండెల్లి, మాజీ జడ్పీటీసీ ముక్క శంకర్, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె


మల్యాల: నిరసన తెలుపుతున్న ఆశా కార్యకర్తలు

జిల్లాలోని వివిధ మండల కేంద్రాల్లో ఆశా వర్కర్ల సమ్మె కొనసాగుతోంది. సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రూ.18,000 వేతనం పెంచాలని, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్, రిటర్మెంట్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మెకు పలువురు సంఘీభావం తెలిపారు. దూరం నుంచి వస్తున్న ఆశా వర్కర్లకు మధ్యాహ్నం అన్నదానం చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్

భిక్షాటన చేస్తూ నిరసన

సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని జిల్లాలోని వివిధ మండలాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మెలో భాగంగా శుక్రవారం భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పనికి తగిన వేతనం చెల్లించకుండా వెట్టి చాకిరి చేయిస్తుందని ఆరోపించారు. న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని, అంగన్‌వాడీ టీచర్లను రోడ్డుకీడ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని సీఐటీయూ జగిత్యాల జిల్లా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల వెల్ఫేర్ సంఘం అధ్యక్షురాలు రజిత, అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి విడాలని నినాదాలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


రాయికల్‌లో అంగన్‌వాడీ కార్యకర్తల భిక్షాటన

●ఎన్ఎస్ఎస్ వలంటీర్ల శ్రమదానం

మెట్‌పల్లిరూరల్: స్వచ్ఛత హీ సేవాలో భాగంగా మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మేడిపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం శ్రమదానం చేశారు. సర్పంచ్ తిరుపతిరెడ్డి, ప్రిన్సిపల్ చంద్రశేఖర్, హెచ్‌ఎం వాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెంకయ్య ఉన్నారు.

కోరుట్ల: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్, మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ జిందం రాజేశ్, ఎన్ఎస్ఎస్ పీఓ ఎం. గంగాప్రసాద్, శ్రీనివాస్, సుబ్రమణ్యం, సారా నిషాంత్, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

జగిత్యాలరూరల్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ శివకుమారి అన్నారు. శుక్రవారం కల్లెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు, ఎంపీడబ్ల్యూ వర్కర్లకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రవిబాబు, డాక్టర్ స్వాతి, స్టాఫ్ నర్సులు దివ్యజ్యోతి, సరిత, ల్యాబ్ టెక్నీషియన్ బెనర్జీ, ఏఎన్ఎంలు జయప్రద, శైలజ, పంచాయతీ కార్యదర్శులు రాజు, కిరీటి, రాఘవ, శివ పాల్గొన్నారు.

రాయికల్: మండలంలోని ఒడ్డెలింగాపూర్ గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో ప్రమీల, హెచ్‌ఈవో శ్రీనివాస్, సూపర్‌వైజర్లు శ్రీధర్, రత్నమాణిక్యం, లాలమ్మ, ఫార్మాసిస్ట్ దీపిక, స్టాఫ్‌నర్సు సునీత, మౌనిక, ల్యాబ్‌టెక్నీషియన్ రాజమణి పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాల పంపిణీ


ప్రశంసా పత్రాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

గొల్లపల్లి: మండలంలోని దట్నూర్ యూపీఎస్ విద్యార్థులకు శుక్రవారం హెచ్‌ఎం, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ప్రశంసా పత్రాలను సర్పంచ్ ఆకుల పావనినగేశ్ పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ...ఆజాదీక అమృత్ మహోత్సవాల సందర్భంగా జాతీయ గీతాన్ని ఆన్‌లైన్లో పాడి ఇతరులు పాడే విధంగా సుదర్శన్ ప్రోత్సహించారని, కరోనా సమయంలో మాస్కులు, శానిటైజర్లు అందించారని పేర్కొన్నారు. విద్యార్థులకు పలురకాల పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మీసాల పోచవ్వ, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ బిసగొని గంగజాల, ఉపాధ్యాయులు రాచకొండ హరికృష్ణ, జెట్టి లక్ష్మీనర్సయ్య, ప్రతాప్ నాగరాజు చింత మాధవి, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఈశ్వర్

పెగడపల్లి: మండలంలోని దోమలకుంట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సతీశ్‌తో పాటు పలువురు శుక్రవారం కరీంనగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుడు బాలుసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా మంత్రి ఈశ్వర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో ప్రతి ఒక్కరికీ పార్టీ న్యాయం చేస్తుందన్నారు. మండలంలోని అయితిపల్లి గ్రామంలో యాదవ సంఘం భవన నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరయ్యాయి. శుక్రవారం కరీంనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఈశ్వర్ సంఘం నాయకులకు ప్రొసీడింగ్ అందజేశారు. ఉపసర్పంచ్ లచ్చయ్య, సంఘం నాయకులు మల్లేశ్‌యాదవ్, విజయ్‌యాదవ్, రమేశ్, మల్లయ్య, నరసయ్య, హనుమంతు, పర్వతాలు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: జిల్లా కేంద్రంలో తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో చాంపియన్‌షిప్ 2022–23 తైక్వాండో పోటీలను అక్టోబర్ 1, 2 తేదీల్లో నిర్వహించనున్నామని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం పోటీలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలో పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వివిధ జిల్లాల నుంచి సుమారు 600 మంది పోటీల్లో పాల్గొంటారని అసోసియేషన్ కార్యదర్శి సంతోష్ తెలిపారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ మంచాల కృష్ణ, కోటగిరి భూమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అభినందనలు

మెప్మా ఆధ్వర్యంలో పనిచేసే రిసోర్స్ పర్సన్స్‌కు సీఎం కేసీఆర్ ఇటీవల రూ.2 వేల వేతనం పెంచడంపై ఆర్పీలు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ఎప్పుడూ ప్రతి ఒక్కరికీ అండగా ఉంటుందని, సీఎం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.

పాతదాంరాజుపల్లిలో కంటి వైద్యశిబిరం


శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

మల్లాపూర్: ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి లయన్స్‌క్లబ్‌వారు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమని ఎంపీపీ కాటిపెల్లి సరోజన, జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పాతదాంరాజుపల్లి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని లయన్స్ అధ్యక్షుడు కనుక సంజీవ్‌తో కలిసి ప్రారంభించారు. గ్రామాల్లోని నిరుపేదల కోసం వైద్యశిబిరాలు నిర్వహించడం సామాజిక బాధ్యతగా అభివర్ణించారు. ప్రజలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసిన ప్రతి డాక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 102 మందికి వైద్యపరీక్షలు చేసి రూ.70వేల విలువ గల మందులు అందజేశారు. 74 మందిని శస్త్ర చికిత్స కోసం కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ జిల్లా సభ్యుడు దేవ మల్లయ్య, సర్పంచ్ మైదాసు శ్రీనివాస్, ఎంపీటీసీ క్యాతం సుజాతనరేష్, లయన్స్‌క్లబ్ రీజినల్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, మండల అధ్యక్షుడు కనుక సంజీవ్, కార్యదర్శి తోట రాజరెడ్డి, కోశాధికారి ఇల్లి జైపాల్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రమేశ్, పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు దశరథం, లయన్స్ క్లబ్ సభ్యులు సుతారి రాజేందర్, క్యాతం సురేశ్‌రెడ్డి, మోర సతీష్, బెజ్జారపు ధనుష్, సీహెచ్‌వో రామ్మోహన్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

●ఫ్యాన్లు వితరణ



మెట్‌పల్లి: పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలకు ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం మూడు ఫ్యాన్లు అందజేశారు. విద్యార్థినుల ఇబ్బంది దృష్ట్యా ఫ్యాన్లను ప్రిన్సిపాల్ కోటగిరి ఆనందంకు అందించారు. గుండ లవ్‌కుమార్, ముక్క వెంకటేశ్వర్, మంత్రి అంజయ్య, శ్రీనివాస్‌లున్నారు.

●వైకుంఠరథం సమకూర్చాలి

కథలాపూర్: మండలంలోని బొమ్మెన గ్రామానికి వైకుంఠరథం సమకూర్చాలని గ్రామంలోని బీజేపీ నాయకులు ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధి, బీజేపీ నేత చెన్నమనేని వికాస్‌రావుకు శుక్రవారం వేములవాడలో వినతిపత్రం ఇచ్చారు. వైకుంఠరథాన్ని గ్రామాభివృద్ధి కమిటీకి అప్పగిస్తే ప్రజలందరికి అందుబాటులో ఉంటుందని విన్నవించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కోన్‌రెడ్డి జలందర్‌రెడ్డి, నాయకులు బుంబర్తి సురేశ్, గాండ్లోజి స్వామి, లక్ష్మీనర్సయ్య, ఉరుమల్ల అంజయ్య తదితరులు ఉన్నారు.

●మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

రాయికల్: పెండింగ్ బిల్లులు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరింది. అదనపు బడ్జెట్ కేటాయించాలి, గ్యాస్ సబ్సిడీ ఇవ్వాలన్నారు.

కోరుట్లరూరల్: మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె పదిరోజులుగా కొనసాగుతోంది. సమ్మెకు రాష్ట్ర ప్రాథమిక పాఠశాలల సంఘం ప్రధాన కార్యదర్శి అడ్డగట్ల గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి వెంకట రమణ, కోరుట్ల మండల అధ్యక్షుడు అంకం ప్రతాప్, ఎక్కల్‌దేవి వెంకట రమణ శుక్రవారం సంఘీభావం తెలిపారు.

●మూడో రోజూ గణేశ్ నిమజ్జన వేడుకలు

జగిత్యాలటౌన్: పట్టణంలో గణేశ్ శోభాయాత్ర, నిమజ్జనం మూడో రోజూ కొనసాగింది. శుక్రవారం పట్టణంలోని పలు గణేశ్ మండపాల నిర్వాహకులు గణనాథులను శోభాయాత్రగా చింతకుంటకు తరలించి నిమజ్జనం చేశారు. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు, బల్దియా సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.